ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -46 పేజీలు - 08 వెల - 06/-
బుధవారం 28 మే 2025

# నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి

- ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది
- కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నాం
- సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం
- ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం బాగా కలిసి వచ్చింది
- పీక కోస్తున్నా.. జై తెలుగుదేశంఅన్న చంద్రయ్య స్ఫూర్తి
- ఏపార్టీలో అయినా టిడిపి వర్సిటీ విద్యార్థులే
- అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం
- నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం
- ఆసల్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు
- మహానాడు వేదికగా ఘాటు హెచ్చరికచేసిన చంద్రబాబు







## మహానాడు వేదికగా అధ్యక్షుడు చంద్రబాబు

**కడప, మే 27: (రిపబ్లిక్ న్యూస్)**
దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమానమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు.

మిగతా 2లో

## చైనా, పాక్‌లకు చెక్: భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి గ్రీన్ సిగ్నల్!

- భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి రక్షణ శాఖ ఆమోదం
- ఏడీఏ ఆధ్వర్యంలో ఐదో తరం యుద్ధ విమానాల రూపకల్పన
- ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రాజెక్టు అమలు




## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు
- యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు
- పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ



. **మే 27: (రిపబ్లిక్ న్యూస్)**గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మిగతాది 2లో...

## రెండో విడత పద్మ పురస్కారాలు

- శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం
- ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల కార్యక్రమం
- నటి శోభనకు పద్మభూషణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు పద్మశ్రీ



ఢిల్లీ **మే 27: (రిపబ్లిక్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు
మిగతాది 2లో...

## రాజీవ్ యువ వికాసం పథకం.. 5 లక్షల మందికి లబ్ధి

- డిప్యూటీ సీఎం కీలక ప్రకటన
- జూన్ 2 నుంచి 9 వరకు మంజూరు పత్రాల పంపిణీకి నిర్ణయం
- జూన్ 15 తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ ప్రారంభం
- అక్టోబర్ 2 నాటికి 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక
- తొలి దశలో లక్ష రూపాయలలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ జారీ



. **మే 27: (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.
సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను మిగతాది 2లో...

## థియేటర్లలో తనిఖీలు

- పవన్ ఆదేశాలతో వెంటనే రంగంలోకి అధికారులు...
- టికెట్ ధరల గురించి ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలని స్పష్టీకరణ
- తన సినిమాకు కూడా ఇదే వర్తిస్తుందన్న డిప్యూటీ సీఎం
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో థియేటర్లపై అధికారుల దృష్టి
- కాకినాడ సినిమా రోడ్డులోని థియేటర్లలో ఆర్డీవో, ఎమ్మార్వోల తనిఖీలు
- తినుబండారాల అధిక ధరలు, నాణ్యతపై పవన్ ఆరా
- సినిమా హాళ్లలో గుత్తాధిపత్యంపై విచారణకు మంత్రికి సూచన
- ధరలు తగ్గితే ప్రేక్షకులు పెరుగుతారని, ప్రభుత్వానికి ఆదాయమన్న పవన్



. **మే 27: (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన ఆదేశాలతో అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. సినిమా హాళ్లలో తినుబండారాల అధిక ధరలు, నిర్వహణ లోపాలపై ఆయన దృష్టి సారించడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా కాకినాడలో ఈ తనిఖీల ప్రభావం స్పష్టంగా కనిపించింది.
కాకినాడ సినిమా రోడ్డులో ఉన్న చాణక్య, చంద్రగుప్త థియేటర్లలో ఆర్డీవో, ఎమ్మార్వోలు, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దపూడి, కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా మార్చి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సినిమా హాళ్ల బంద్ ప్రకటన నేపథ్యంలో, మిగతాది 2లో...

# నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి



(మొదటి పేజీ తరువాయి)
ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. అని సిఎం చంద్రబాబు అన్నారు. ఉదయం 10 గంటల వరకు ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరిగింది. సిఎం చంద్రబాబు పార్టీ సభ్యత్వాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అక్కడ ఏర్పాటు- చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి,



అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా.



మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

## ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు

**.. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్**

**.. కడప మహానాడులో పేర్కొన్న మంత్రి టి.జి భరత్**

సీఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం ఉండటం మన అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్. దేశ విదేశాల్లో ఆయన గురించి ఎంతో మంది గొప్పగా చెప్పుకుంటారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం ఏపీ ప్రజలకు గొప్ప వరం. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు.. కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా ఆయన పాదయాత్ర చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారు. వారి కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసు. నేడు టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో మనం సాధించాం. రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకొస్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అన్నివిధాలా ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నికల్లో మాటిచ్చిన విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.



# థియేటర్లలో తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)
సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తమ శాఖ చేపట్టిన చర్యలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్లో సినిమా హాళ్ల నిర్వహణను పటిష్టంగా చేపట్టి, ప్రేక్షకులకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పవన్ తో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సమావేశమయ్యారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటన, ఆ తర్వాత శాఖాపరంగా తీసుకున్న చర్యల గురించి పవన్ కు దుర్గేశ్ వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు.కొత్త సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగతంగా కాకుండా, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (ఫిల్మ్ ఛాంబర్) ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించేలా పటిష్టమైన విధానాన్ని అమలు చేయాలని పవన్ స్పష్టం చేశారు. త్వరలో విడుదల కానున్న తన చిత్రం 'హరిహర వీరమల్లు'కు కూడా ఇదే నిబంధన వర్తిస్తుందని, నిర్మాత నేరుగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే ధరల పెంపు ప్రతిపాదనలు పంపాలని తేల్చిచెప్పారు. టికెట్ ధరలు, సినిమా హాళ్ల నిర్వహణ వంటి ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు.
సినిమా హాళ్లలో టికెట్ ధరలతో పాటు తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి వాటర్ బాటిల్ ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చ జరిగింది. వీటి వాస్తవ ధరలు, విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలపై సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ జరిపి, ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు. మల్టీప్లెక్స్లు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాల వ్యాపారంలో గుత్తాధిపత్యం నడుస్తోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి దుర్గేశ్ కు సూచించారు. తినుబండారాల ధరలు అందుబాటులో ఉంటేనే ప్రేక్షకులు కుటుంబాలతో సినిమాకు వస్తారని, తద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై పన్నుల శాఖతో సమీక్షించాలని తెలిపారు.
సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెనుక ఉన్న కారణాలు, కొందరు వ్యక్తుల ప్రమేయం, ఇద్దరు నిర్మాతలు తమకు సంబంధం లేదని ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లా నుంచే బంద్ ప్రకటన రావడం వంటి అంశాలపై చర్చించారు. బంద్ వెనుక ఒక నిర్మాత, థియేటర్లు కలిగిన రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ కోణంలో కూడా దర్యాప్తు చేయాలని పవన్ సూచించారు.
"ఈ బంద్ ప్రకటన వెనుక ఎవరున్నా, వారు జనసేన పార్టీకి చెందినవారైనా సరే, కఠిన చర్యలు తీసుకోవాలి. బెదిరింపులతో వ్యాపారాలు చేసే అనారోగ్యకర వాతావరణాన్ని సహించవద్దు" అని స్పష్టం చేశారు. సినిమా వ్యాపారం సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి, ఇతర సినీ సంఘాలకు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే, ప్రభుత్వం తీసుకురానున్న సమగ్ర సినిమా అభివృద్ధి పాలసీ కోసం సినీ పరిశ్రమలోని అన్ని వర్గాల నుంచి సూచనలు స్వీకరించాలని చెప్పారు. న్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.
సినిమా హాళ్లలో టికెట్ ధర కంటే పాప్కార్న్, ఇతర తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి మంచినీళ్ల సీసాల ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చించారు. వీటి వాస్తవ ధరలు, ప్రస్తుత విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ధరల నియంత్రణ చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్స్లు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలో గుత్తాధిపత్యం కొనసాగుతోందన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఆయన సూచించారు. కుటుంబ సమేతంగా సినిమాకు వచ్చే ప్రేక్షకులు తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి ఉండకూడదని పవన్ అభిప్రాయపడ్డారు. ధరలు అందుబాటులో ఉంటే ప్రేక్షకుల సంఖ్య పెరిగి, పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం కూడా మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ అంశంపై పన్నుల శాఖతో కూడా పరిశీలన చేయించాలని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి చేసిన ఈ సూచనల నేపథ్యంలోనే అధికారులు తక్షణమే రంగంలోకి దిగి థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చైనా, పాక్లకు చెక్: భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి గ్రీన్ సిగ్నల్!

వైమానిక దళం బలోపేతమే లక్ష్యంగా కీలక నిర్ణయం భారత రక్షణ రంగం మరో కీలక ముందడుగు వేసింది. దేశీయంగానే అత్యాధునిక ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్లను తయారు చేసుకునే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఆమోదముద్ర వేశారు. చైనా తన వైమానిక శక్తిని వేగంగా విస్తరించుకోవడమే కాకుండా, పాకిస్థాన్కు కూడా అత్యాధునిక యుద్ధ విమానాలను అందించేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో భారత్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సరికొత్త యుద్ధ విమానం రెండు ఇంజన్లతో, ఐదో తరం (ఫిఫ్త్ జనరేషన్) సైనిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) పర్యవేక్షించనుంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖ వెలువరించిన ప్రకటన ప్రకారం, ఈ స్టెల్త్ ఫైటర్ ప్రోగ్రామ్ను పూర్తిగా దేశీయ సంస్థలే ముందుకు తీసుకెళతాయి. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా స్వతంత్రంగా లేదా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టులో పాల్గొనేందుకు బిడ్లు దాఖలు చేయవచ్చని రక్షణ శాఖ స్పష్టం చేసింది.
ఈ ప్రాజెక్టులో భాగంగా, స్టెల్త్ విమానం నమూనా (ప్రోటోటైప్)ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ, ప్రైవేటు రంగ రక్షణ సంస్థల నుంచి ప్రాథమిక ఆసక్తి వ్యక్తీకరణలను (ఈఓఐ) ఏడీఏ త్వరలో ఆహ్వానించనుంది. రక్షణ రంగంలో ప్రైవేటు తయారీని ప్రోత్సహించడంతో పాటు, దేశంలో యుద్ధ విమానాల తయారీలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)పై ఒత్తిడి తగ్గించేందుకే ఈ ఏడాది మార్చిలో ఒక ఉన్నత స్థాయి రక్షణ కమిటీ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యానికి సిఫార్సు చేసింది.ప్రస్తుతం భారత వైమానిక దళంలో ఎక్కువగా రష్యా, ఫ్రెంచ్ యుద్ధ విమానాలే ఉన్నాయి. భారత వైమానిక దళంలో ఆమోదించిన 42 స్క్వాడ్రన్లకు గాను ప్రస్తుతం 31 స్క్వాడ్రన్లు మాత్రమే ఉండటంతో, ఈ కొరతను అధిగమించేందుకు కూడా స్టెల్త్ ఫైటర్ ప్రాజెక్ట్ ఊతమిస్తుందని భావిస్తున్నారు.
చైనా తన వైమానిక దళాన్ని వేగంగా విస్తరించుకోవడమే కాకుండా, పాకిస్థాన్ వైమానిక దళ విస్తరణకు కూడా సహాయం చేస్తుండటంతో, భారత్ తన స్వదేశీ స్టెల్త్ విమాన ప్రాజెక్టును వేగవంతం చేయాలని నిర్ణయించింది. భారత్ ప్రస్తుతం ఐదో తరం సైనిక విమానాల అభివృద్ధిపై దృష్టి సారించగా, చైనా ఇప్పటికే తన ఆరో తరం యుద్ధ విమానం (చెంగ్డూ ఎయిర్క్రాఫ్ట్ కార్పొరేషన్ అభివృద్ధి చేసిన జే-36గా భావిస్తున్నారు) నమూనాను ప్రదర్శించి, పరీక్షలు కూడా నిర్వహించింది.

## రెండో విడత పద్మ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)
మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజీ తరువాయి)
ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు.ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్-డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాజీవ్ యువ వికాసం పథకం..

(మొదటి పేజీ తరువాయి)
జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలలోపు విలువ గల చిన్న యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జపాన్ తో కాదు... చైనాతో పోటీ పడండి

## జూన్ 2న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు విజయవంతం చేయాలి.... కె రామకృష్ణ




**కర్నూలు ప్రతినిధి మే 27 (రిపబ్లిక్ న్యూస్)**
భారత దేశం ఆర్థికంగా జపాన్ దేశం కంటే ముందుందని మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రపంచంలోని దేశాలతో పోల్చుకుంటే భారతదేశం జిడిపి జపాన్ కంటే ముందుందని ఎన్డీఏ బాగస్వాములు లైన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాన్ లు పీఎం మోడీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారని జపాన్ తో కాదు,ప్రపంచంలో రెండస్థానంలో ఉన్న చైనాతో పోటీ పడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. మంగళవారం సీఆర్ భవన్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలతో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జపాన్ జనాభా 12కోట్ల 30లక్షలు, భారతదేశ జనాభా 146 కోట్ల ఉందన్నారు. జపాన్ దేశ జిడిపి 4.186 ట్రిలియన్ కాగా భారతదేశ జీడీపీ 4.187 ట్రిలియన్ ఉందని జనాభా ప్రకారం 134 కోట్ల జనాభా ఎక్కువగా ఉన్న మన జీడీపీకి వారి జీడీపీకి వ్యత్యాసం చాలా తక్కువగా ఉందన్నారు. అదే భారతదేశంలో 1947లో స్వాతంత్ర్యం వచ్చింది . చైనాకు 1948లో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 1987 వరకు ఇరుదేశాల సమానంగా ఉన్నా నేడు చైనా ప్రపంచంలోనే అమెరికా తరువాత రెండవ స్థానంలో 19.23 శాతం ఆర్థిక అభివృద్ధి సాధించిందన్నారు. చైనాతో పోటి పడకుండా జపాన్ తో పోటీ పడటం ఏమిటని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబునాయుడు కూడా మోడీ భజన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. భారత దేశం ఏవిషయంలో అభివృద్ధి సాధించిందో చెప్పాలని ప్రశ్నించారు. 2014 మోడీ అధికారంలోకి వచ్చినపుడు భారత దేశం అప్పు రూ.84లక్ష కోట్లు గాకా ప్రస్తుతం రూ 224 లక్షల కోట్లు కు పెరిగిందన్నారు.మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించారా, దేశంలో నిరుద్యోగం తగ్గించారా, విదేశాల్లో ఉన్న నల్లడబ్బులు తెచ్చారా అని ప్రశ్నించారు. పాకిస్తాన్ తో ఎందుకు యుద్ధం విరమించారో సమాదానం చెప్పాలన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెపితే యుద్ధం విరమిస్తారా అని దేశ పరువు ప్రతిష్టలు దిగజార్చారన్నారు. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ అమెరికా మధ్యవర్తిత్వంను ఏమాత్రం లెక్కచేయకుండా వ్యతిరేఖించారన్నారు.సీఎం చంద్రబాబునాయుడు వైఖరి మార్చుకోవాలని ఈ విషయంపై డిబెట్ కు రావాలన్నారు. పవన్ కళ్యాన్ జమిలీ ఎన్నికలపై తమిళనాడులోని డీఎంకేతో మాట్లాడతానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా నేటికి సూపర్ సిక్స్ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్నికలల్లో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్ల స్థలం, పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్ల స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణంకు 5లక్షలు ఇవ్వాలని, రైతులకు ఇస్తామన్న పెట్టుబడి కేంద్రంతోకలిపి 20వేల రూపాయలు వారి ఖాతాలో జమచేయాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని జూన్ 2వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాధం, జీ చంద్రశేఖర్, నగర సహాయ కార్యదర్శులు సి మహేష్,డి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి.

### జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.






**కర్నూలు ప్రతినిధి మే 27: (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలనిజాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర- 2025,యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్యసమావేశం నిర్వహించారు.
జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సూచించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకొనుటకు మన జిల్లాలో యోగ %ఝ్ఘుఎజ్ఝుఖస్త్రఅ% నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు. యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.
డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు..కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లుస్సర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధన ద్వారా ఆరోగ్యం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు




**కర్నూలు ప్రతినిధి మే27( రిపబ్లిక్ న్యూస్)**
యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు, డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మహానాడు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు






**తుగ్గలి ప్రతినిధి మే 27 (రిపబ్లికు న్యూస్)**
కడప జిల్లాలో మూడు రోజులపాటు జరుగుచున్న మహానాడు 43 వసంతాల మహెూత్సవ సంబరాలకు తుగ్గలి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు మరియు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఏడాదికి ఒకసారి నిర్వహించే పసుపు పండుగకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో మంగళవారం రోజున తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించే మహానాడు కార్యక్రమానికి నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివస్తున్నారని,కడప జిల్లా మొత్తం మూడు రోజులపాటు పసుపుమయంగా మారుతుందని తెలియజేశారు.మూడు రోజులపాటు నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,మిద్దె వెంకటేశ్వర్లు,తిమ్మప్ప యాదవ్,డాక్టర్ చంద్ర,చంద్రబోస్, తదితర మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

# నిత్య జీవితంలో యోగా భాగం కావాలి

### -నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు







**కర్నూలు ప్రతినిధి మే 27 (రిపబ్లిక్ న్యూస్) :** యోగాతో ఎన్నో ప్రయోజనాలున్నాయని, నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన ఖానా ఖజానా వద్ద యోగ ఆసనాల ఉచిత శిక్షణలో పాల్గొని ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో యోగా ప్రధానమైనదన్నారు. జూన్ 21 వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిర్లా కాంపౌండ్ లోని ఖానా ఖజానా వద్ద ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగ ఆసనాల ఉచిత శిక్షణ జరుగుతుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.కార్యక్రమంలో కోచ్లు అక్షర, మునిస్వామి పాల్గొన్నారు.

# ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### తూకాల్లో తేడాలు ఉండకూడదు -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు ప్రతినిధి, మే 27: (రిపబ్లిక్ న్యూస్) :** ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు..మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు..అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హెూమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు....తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..
కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మంచి సమాజాన్ని నిర్మిద్దాం

### - బ్రహ్మానంద చారి



**బనగానపల్లె, మే 28 రిపబ్లిక్ న్యూస్ :** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం పాయ పొలం నందు జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో 'మంచి సమాజాన్ని నిర్మిద్దాం' కరపత్ర ఆవిష్కరణ చేసి ఉపాధి కూలీలతో పంపిణీ అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వారితో బ్రహ్మండచారి మాట్లాడుతూ...సమీక్ష కృషితో మంచి సమాజాన్ని నిర్మిద్దాం ఉన్నారు ప్రతి ఒక్కరు రేపటి భవిష్యత్తు కోసం పొదుపు అలవాటు చేసుకోవాలని అలాగే అందరికీ విద్య అందరి లక్ష్యం కావాలని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని ధూమపానం మద్యపానం పొగాకు ఉత్పత్తులను మనం మానుకొని వాటి వల్ల కలిగే నష్టాలు మన కుటుంబ సభ్యులకే కాక పదిమందికి తెలియజేయాలని అలాగే మంచి సమాజాన్ని గురించి బ్రహ్మానంద చారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ వర్కర్ అనిల్ గౌడ్, ఉపాధి కూలీలు నాగేశ్వరరావు శ్రీకాంత్ అర్జున్ సావిత్రి లక్ష్మీ మద్దిలేటి స్వామి దాసు మరియు పలుకూరు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
బుధవారం 28 మే 2025

# దేశ దార్శనిక నాయకుడికి ఘన నివాళి



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం. మే 27 :** స్వతంత్ర దేశానికి తొలి ప్రధానిగా సుదీర్ఘ కాలం పాటు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పనిచేశారు.ఆయన 1889 నవంబర్ 14న ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో మోతీలాల్ నెహ్రూ,స్వరూప రాణి దంపతులకు జన్మించారు. దేశ దర్శనిక నాయకుడికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులర్పించారు.తన దార్శనిక నాయకత్వంతో, నెహ్రూ దేశ రాజకీయాల్లో, సమకాలీన భారత దేశాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.1964 మే 27న నెహ్రూ మరణించారు. జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి నేడు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు.నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో భారత దేశ ముద్దు బిడ్డ దేశ తొలి ప్రధాన మంత్రి భారత రత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి. ఇమామ్ ,జిల్లా మాజీ కార్యదర్శి రామాంజనేయులు, నరసింహా రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మండల నాయకులు నాగేంద్ర, మైనార్టీ నాయకులు షఫీ, సునీల్, వినోద్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ వర్కర్ల కు వేతన బకాయిలు చెల్లించాలి

### ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 27 :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జిఎంసీ, ఎస్ ఎస్ హెచ్ లలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి ) ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలలో సక్రమంగా ఏ ఒక్క కార్మికునికి కుడా నెల వేతనాలు ఏ1 ఏజెన్సీ చెల్లించ లేదన్నారు.,నెలల తరబడి కార్మికులకు వేతనాలు చెల్లించకపోతే ఆ కుటుంబాల జీవన పరిస్థితి ఏంటని మండిపడ్డారు.ఇంటి అద్దెలు కట్టలేక కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు,చాలీ చాలని వేతనాలతో బతుకీడుస్తుంటే నెలల తరబడి వేతనాలు రాకపోయినా అధికారులు మాత్రం పట్టించుకాలేదన్నారు.పలుమార్లు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుపోయినా పలితం లేదన్నారు, ఈపిఎఫ్,ఇఎస్ఐ సమస్యలు ఏళ్ళ తరబడి పరిష్కారం కాక కార్మికులు ఇబ్బందులకు గురవు తున్నారు. కార్మికుల వేతన బకాయిలు చెల్లించలేని పక్షంలో దశలవారి ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి రాజు, భార్గవి, ప్రశాంత్,,లక్ష్మిదేవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు కొత్త బస్టాండ్ ఆవరణలో హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం!



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 27 మే (రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు చిత్తూరు జిల్లా కేంద్రంలోని చిత్తూర్ కొత్త ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో కోర్ ngo ఆధ్వరియంలో జానపద కళాబృందం చెత, జానపద పాటలతో, HiV ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం జరుపబడింది, ఈ కార్యక్రమానికి చిత్తూర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వెంకటపతి, శంకరం, మరియు కోర్ ఎన్. జి. ఓ. పి. ఎం సద్దాం, యూ.పీ.హెచ్. సి డాక్టర్ దయాసాగర్, ఆశా వర్కర్, ఎన్. జి. ఓ, సిబ్బంది అందరి తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు !

# 27 నుంచి 30 వరకు భారీవర్షాలు



**కౌతాళంప్రతినిధి**
**మే 27 (రిపబ్లిక్ న్యూస్)**
కౌతాళం, మండల కేంద్రమైన జిల్లా కలెక్టర్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ సూచనలు మేరకు 27 నుంచి 30 వరకు భారీ వర్షాలు కౌతాళం తాసిల్దార్ రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు భారీ వర్షాలు గాలివాన ఉరుముల తో కూడిన వర్షం వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని కౌతాళం మండలంలోని ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని అవసరమైతేనే బయటికి రావాలి అని సూచించారు. నది ఒడ్డున ఉండే గ్రామాలు, మెలిగనూర్ నాదిచాగి, గుడికాంబాలి వల్లూరు, మరాలి, గ్రామ ప్రజలందరూ నది దగ్గరకు వెళ్లకూడదని సురక్షితంగా అప్రమత్తంగా ఉండాలని బయట బహిరంగ ప్రదేశాలలో చెట్ల కింద విద్యుత్ స్తంభాలు కింద ఉండకూడదని తెలియజేశారు. వర్షం పడుతున్న సమయంలో స్తంభాలను విద్యుత్ బోర్డర్లను ముట్టుకోకూడదని పిల్లలను వృద్ధులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని మండల ప్రజల ప్రజలందరికీ తెలియజేశారు.

# పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 61 వ వర్ధంతి



**మంత్రాలయం మే28(రిపబ్లిక్ న్యూస్):-** కోసిగి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాసులు దొర ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి మురళీకృష్ణ దొర ఆధ్వర్యంలో శ్రీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా శ్రీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే జిలాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ మేలు చేసిన భారత దేశ స్వతంత్ర సమరయోధుడు భారత ప్రధమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ సేవలను దేశ ప్రజలందరూ మరువలేనివని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె జిలాని అభిప్రాయపడ్డారుప్రజలకు లాభం చేసే లక్ష్యమే లేని ఎన్ డి ఏ కూటమి పార్టీలను అధికారంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా పలువురు నీతిలేని కూటమి నాయకులు అబద్ధాల సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం కావస్తున్నా బాధ్యతాయుతముగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసే ఎన్డీఏ కూటమి నీచులను నీచముగా చూస్తున్న ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నీచులను ఓడించి ప్రజలను మేలు చేసిన అఖిలభారత కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి తెచ్చుకోవడమే ప్రజల కర్తవ్యం గా ప్రజలందరూ భావిస్తున్నారని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే జిలాని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్యామ్ దొర ఖాదర్ తిరుమల రాజా హయాద్ భాష ఈరన్న శానవాజ్ రాజు దావీద్ తదితరులు పాల్గొన్నారు

# ఉరుకుంద వెళ్లే భక్తులకు ట్రాఫిక్



**మంత్రాలయం మే28(రిపబ్లిక్ న్యూస్):-**
కర్నూలు జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయినటి వంటి ఒక్కటీ ఉరుకుంద గ్రామములో వెలసినటి వంటి శ్రీ లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి. స్వామి కొలిచిన వారికే కొంగు బంగారం అగును. ఆడిన వరాలు తీర్చే దేవుడు ఉరుకుంద ఈరన్న స్వామి.స్వామివారిని దర్శించుకోనేందుకు ఇతర రాష్ట్రాలు అయినటివంటి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి రోజు వందల సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. అయితే మంగళవారం అమావాస్య రోజున కాబట్టి స్వామి వారిని దర్శించుకొనుటకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేల సంఖ్యలో తరలివచ్చారు. అయితే కోసిగి నుంచి ఉరుకుంద కు వెళ్లాలంటే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం జుమ్మాలదిన్నె గ్రామములో వాహనాలు వెళ్లేంతే దారి ఉండటం వల్ల దాదాపుగా 2గంటలు పాటు ట్రాఫిక్ పడడం వల్ల ఉరుకుంద వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతూ వెళ్లారు. అంటే ప్రతి అమావాస్య, మరియు ప్రతి సంవత్సరం శ్రావణమాసం వస్తే చాలు ఎక్కువగా వాహనాలు రావడం వల్ల శ్రావణమాసం లో భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్వామి వారిని దర్శించుటకు వచ్చే భక్తులు మాట్లాడుతూ అధికారులు ఎప్పుడైతే రోడ్డు వేడెల్పు గా వేస్తారని చర్చించుకుంటున్నారు.

# పాములపాడు-కొత్తపల్లి మండలాలను కలిపి నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలి

**రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలి.**

**నాన్యత లేని, తెలుగు గంగ ఎర్రరాయి మెత్తని కంకర రోడ్డుకు వాడుతున్నారు- దీనిపై థర్డ్ పార్టీ ఎంక్వయిరీ లేదు ?.**
**కనుక నాణ్యతలేని ఈ నేషనల్ హైవే 340సి రోడ్డు పనులపై సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలి**

**:-లబ్బి.వెంకటస్వామి (నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే)**



**పాములపాడు మే 27 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, చెలిమిల్ల రస్తాలో నిర్మిస్తున్న కొత్తపల్లి–పాములపాడు మండలాలను కలుపుతున్న నేషనల్ హైవే ఎన్ఎస్ 340 సి అండర్ బ్రిడ్జిని నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, నాయకులు,కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి సదర్శించారు.ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే ఈ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జిని హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అండర్ బ్రిడ్జి ద్వారా దాదాపు 50 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఆంధ్రప్రదేశ్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి పుణ్యక్షేత్రాలు కొత్తపల్లి మండలంలో ఉన్నాయని, వీటిని సందర్శించడానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, ప్రజలే కాక, చాలా రాష్ట్రాల నుండి పర్యటకులు ఈ పుణ్యక్షేత్రాలకు వస్తుంటారన్నారు. అదేవిధంగా ఈ నేషనల్ హైవే కు నాణ్యతలేని తెలుగు గంగ ఎర్రని మెత్తని రాయి కంకర వేస్తున్నారని అన్నారు. నాణ్యతలేని పనులు యదేచ్ఛగా చేస్తున్న కూడా థర్డ్ పార్టీ ఎంక్వయిరీ లేదన్నారు. ఏ రోడ్లు వేయాలన్నా కూడా ప్రజల అభీష్ట మేరకే, వారి సమస్యలను పరిష్కరించి వేయాలన్నారునేషనల్ హైవే అధికారులు జిల్లా కలెక్టర్లకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారు అన్నారు. కనుక ఈ నేషనల్ హైవే ఎన్ ఎస్ 340 సి నాణ్యతలేని పనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. నేను కూడా నేషనల్ హైవే అథారిటీ పై అధికారులకు కంప్లైంట్ ఇస్తానన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి తహసిల్దార్ జి. సుభద్రమ్మకు అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి వెంట రాజకీయాలకతీతంగా చెలిమిల్ల గ్రామ సర్పంచ్ కె.చంద్రారెడ్డి, లింగాల గ్రామ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, టిఎన్ఆర్.నాగరాజు,సయ్యద్.మా భాష, పి.అంబయ్య,శెట్టి.శివలింగం, డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు, కోట్ల.నాగేశ్వర్ రెడ్డి, కొక్కెరంచ విష్ణువర్ధన్ రెడ్డి, రెండు మండలాల రైతులు మరియు రెండు మండలాల ప్రజలు లచ్చుల గౌడు, బాలరాజు, చంద్రబాబు, జనార్ధన్, కే.వెంకటేశ్వర్లు, ముర్తుజా, పి.బాలరాజు, ఎస్.చిన్న పుల్లయ్య, యేసు, మహమ్మద్ ఘని, పి. వెంకటస్వామి, ఎం.జిలాన్, ఎస్.ఇర్ఫాన్, జూటూరు శ్రీనివాసాచారి ఎస్.చక్రపాణి, డి.వెంకటేశ్వర్లు, విష్ణు, పి.రఘుస్వామి రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, కే.బుషణం, ఎం.రాజు, ఎస్.కె.అలీ బాబు, కే సురేష్ ఎం బాలకృష్ణ కే.దావీదు, ఎం.గోపాల్, ఎస్.మద్దిలేటి, జే.రాము యాదవ్, జి.సుధాకర్, ఎస్.నాగయ్య, బి.మనోహర్, వి.ఆదికృష్ణ, ఎస్.మనోహర్, జి.శ్రీనివాసులు, తదితర నాయకులు, కార్యకర్తలు , రెండు మండలాల ప్రజలు పాల్గొన్నారు.

### మిట్టకందాలలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో
# శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జములమ్మ లకు అభిషేకం, ఆకుపూజ,అన్నదాన కార్యక్రమం




**పాములపాడు మే 27 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో నూతనంగా కొలువైన శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జములమ్మ లకు అమావాస్య రోజున అభిషేకం ఆకు పూజ అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం వారు మాట్లాడుతూ మా వంతుగా 1,30,000 శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ, జమ్ములమ్మ ఆలయంలో టైల్స్ మరియు బండ చట్టం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్–ఎం.వెంకట రమేష్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సుబ్బన్న ,రామకృష్ణ ,బాబు, ప్రసాద్, వెంకటరమణ,వెంకటేశ్వర్లు, రవి, శ్రీరాములు, తాటిపాడు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సునీల్, తదితర నాయి బ్రాహ్మణ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# నవోదయ విద్యాలయం కోసం భూమి సేకరణ

### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం కలెక్టరేట్ మే 27 :**జవహర్ లాల్ నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణ పరిధిలో నెహ్రూ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యాలయం కోసం 30 ఎకరాల భూమి కావాల్సి ఉండగా,కళ్యాణదుర్గం పట్టణంలోని ధర్మవరం రోడ్డులో సర్వే నంబర్ 464లో ఉన్న 17.12 ఎకరాలను,సర్వే నంబర్ 465లో ఉన్న 1.35 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అవసరమైన ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని ఆర్డీఓని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళ్యాణదుర్గం మండలంలోని ఈస్ట్ కోడిపల్లి గ్రామం వద్దనున్న సర్వేనెంబర్ 389లో ఉన్న 37.45 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయి పరిశీలన చేసి వివరాలు తెలియజేయాలని ఆర్డీఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆదికరులు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని
# పలు రకాల వైద్య పరికరాల కొనుగోలు పర్చేస్ కమిటీ సమావేశం.

### సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు ప్రతినిధి మే 27 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈరోజు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పర్చేస్ కమిటీ లో పలు ముఖ్యమైన వైద్య పరికరాలు కొనుగోలుకు సంబంధించి కార్యాచరణ రూపొందించినారు అందులో భాగంగా ముఖ్యంగా కొనుగోలు చేసే వైద్య పరికరాలు
1. హారిజంటల్ ఆటో క్లియర్ 2. ఎయిర్ కంప్రెసర్
3. AMCలో ఆక్సిజన్ పానెల్
4. రెండు హీమోడయాలసిస్ మిషిన్లు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించినట్లు తెలియజేశారు.



**కమిటీ సభ్యులు: -**
1. డాక్టర్ పి. హరి చరణ్, జనరల్ సర్జరీ ప్రొఫెసర్
2. డా.కె.శ్రీనివాసులు ఆర్థోపెడిక్ ప్రొఫెసర్
3 .శ్రీనివాసులు, ఎండోక్రినాలజీ ప్రొఫెసర్
4డా.విశాల, అనస్థీషియా ప్రొఫెసర్



5. డాక్టర్ ఎ. శ్రీ లక్ష్మి, గైనిక్ పొఫెసర్
6. డాక్టర్ ఎస్. లక్ష్మీ బాయి, మెడిసిన్ ప్రొఫెసర్
7. డాక్టర్ బి. వెంకటేశ్వరరావు, CSRMO
ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇవి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు.

## ఘనంగా శ్రీ సలాపురమ్మ వసంతోత్సవం




**బైరెడ్డిపల్లి 27,మే(రిపబ్లిక్ న్యూస్)**మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి గ్రామ నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ సలాపురమ్మ జాతర చివరి రోజు వసంతోత్సవంలో భాగంగా బాణసంచా వేడుకలు మరియు బ్యాండ్ వాయిద్యాల నడుమ భక్తులతో పాటు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికుల పిల్లలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు వర్తింప చెయ్యాలి

**కాకినాడ ప్రతినిధిమే 27,( రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కస్ యూనియన్ AITUC అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో స్థానిక శారదా దేవి గుడి వద్దనున్న మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల సమస్యలపై నిరసన ధర్నా జరిగింది. ఈధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల పిల్లలను రేషన్ కార్డులో యాడింగ్ చేయించుటగాని,తొలగించుడి గాని అవకాశం లేకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుపుదల చేస్తూ ముందు వైఖరి ప్రదర్శిస్తుందని, తిరుపతిలో వెంకటేశ్వర స్వామి



చుట్టూ ప్రదర్శనలు చేసినట్లు సచివాలయాలు చుట్టూ రేషన్ కార్డులు నమోదు కొరకు ప్రదర్శనలు చేయవలసి వస్తుందని, పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, వారి ఉపాధివృత్తి కూలి పని అయినా వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంలో సచివాలయ సిబ్బంది అలసత్వం వహిస్తున్నారని, సచివాలయాల్లో పలుమార్లు అప్లై చేసిన రేషన్ కార్డులు ఇప్పటికీ మంజూరు కావడం లేదని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలు వారికి అందరం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పారిశుధ్య కార్మికుల పట్ల చిత్తశుద్ధి తో వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందరికీ అందేటట్లు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన అన్నారు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల విద్య, వైద్యం దూరమవుతుందని, ప్రజా ప్రతినిధులు కార్మికుల సమస్యలపై స్పందించాలన్నారు. నిరసన ధర్నా అనంతరం ఎడిసి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కటారి సత్యనారాయణ, గంట దివాకర్, ములికి నూకరాజు, నక్క లావరాజు, చని బోయిన నాగ సత్యనారాయణ, ములికి ప్రసాద్, తంగేళ్ల శ్రీను, గంట విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి లో పాసాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ ప్రతినిధి మే 27, (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో వేంచేసి ఉన్న పాసాలమ్మవారి జాతర సందర్భంగా ఈరోజు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాసాళమ్మ తల్లి ఆలయ కమిటీ వారు ఆహ్వానం మేరకు తుమ్మలపల్లి రమేష్ జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు,జగ్గంపేట నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు తుమ్మలపల్లి రమేష్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి రమేష్, రామిశెట్టి రాజు, కర్ణాకుల సూరిబాబు, పాఠం శెట్టి మణికంఠ, తుంపాల సాయి, మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, అడబాల వీరబాబు, రేవూరు శ్రీను, పెద్ది మణికంఠ,వంశి, పద్మరాజు, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు

# శని ప్రార్ధనతో సర్వ దోష నివారణ

**కాకినాడ ప్రతినిధిమే 27,( రిపబ్లిక్ న్యూస్)**

శని ప్రార్థన సకల దోషాల నుండి రక్షించేందుకు ఎంతో అవకాశం ఉంటుందని వేద పండితులు యాతగిరి మద్వేష్ అన్నారు .శనేశ్వర జయంతి సందర్భంగా శతాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని శనేశ్వర విగ్రహానికి మంగళవారం నాడు తైలాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైశాఖ అమావాస్య అందున మంగళవారం కలిసి రావడం అత్యంత శుభప్రదమైనదని మద్వేష్ అన్నారు నవగ్రహాలలో అత్యంత ఆరాధన మూర్తిగా ప్రసిద్ధి కెక్కిన శనీశ్వర స్వామి నిత్యాస్మరణీయులని మనం చేసే ప్రతి కర్మ విజయవంతము అవ్వాలంటే శని ప్రార్థన అవశ్యమని అన్నారు. సూర్య భగవానుని పుత్రునిగా మనం ఆరాధిస్తామని సూర్య దర్శనం ద్వారా మనకు ఆయురారోగ్యము కలుగుతాయని చెప్పారు .నిత్యము నవగ్రహ స్తోత్రం పటణం చేయడం ద్వారా సకల శుభాలు పొందవచ్చు అన్నారు. జాతకములో ఏలినాటి శని మరియు అర్థాష్టమి శని సంచార సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ కర్మ ఫలాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించి తీరాల్సిందేనని అయితే శనీశ్వర ప్రార్థన ద్వారా ఆ ఉపద్రవాన్ని తగ్గించుకోవడానికి ఎంతో అవకాశం ఉందన్నారు. ప్రతినిత్యము ఆంజనేయ




స్వామి మరియు విఘ్నేశ్వరంలను ప్రార్థించడం ద్వారా శని భగవాన్ కి ఎంతో ప్రీతికరమని మరియు త్రిమూర్తుల ఆరాధన కూడా ఎంతో అవసరమని చెప్పారు .

చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు గండికోట సుదర్శన్ మాట్లాడుతూ సాగర సంగమ క్షేత్రంలో చంద్రుడు తపస్సు చేసిన ప్రాంతంగా చొల్లంగిని పురాణాలలో ప్రస్తావిస్తారని అంతటి మహిమ కలిగిన ఈ ప్రాంతంలో శని దోష నివారణకు అనేక కార్యక్రమాలను తాము స్వయంగాను మరియు వేద పండితుల సహకారముతో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్నో శతాబ్దాల క్రితం గురు రాఘవేంద్ర స్వామి మృత్తిక బృందావనం ఈ ప్రదేశంలో ఉండేదని కారణాంతరాల వల్ల ఆలయ ప్రాంగణంలోకి మార్చడం జరిగిందని అంతటి పవిత్రమైన ప్రదేశంలో శనీశ్వరుని విగ్రహాన్ని ప్రతిష్టించడం మన ప్రాంత భక్తుల అదృష్టంగా సుదర్శన్ ప్రస్తావించారు .గురువుల అనుగ్రహం ద్వారా సకల దేవతల యొక్క అనుగ్రహాన్ని మనం తప్పకుండా పొందవచ్చని అనేక దృష్టాంతరాలు ఉన్నాయని సుదర్శన్ వివరించారు . మంగళవారం సందర్భంగా మీ స్వామికి సింధూరము మరియు తమలపాకు పూజ కూడా విశేషంగా జరిగిందని చెప్పారు భక్తులు సహకారంతో పుష్పాలంకరణ చేసినట్టు నీవు వివరించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వల్ల ఏ విధమైన ఇబ్బంది లేకుండా దైవదర్శనం చేసుకుని భక్తులు దైవ దర్శనం చేసుకున్నారని చెప్పారు?

విశ్రాంతి ఉపాధ్యాయులు పన్యాల నరసింహారావు( బుజ్జి) మాట్లాడుతూ చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మధ్వ గురువుల మృత్తిక బృందావనాలు ఉండటం గొప్ప అదృష్టంగా ప్రస్తావించారు ఈ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి, బృందావనాలు , విఘ్నేశ్వర స్వామి, మరియు నాగదేవత విగ్రహాలు ఉండటం మనందరి అదృష్టంగా చెప్పారు.

### కాకినాడ జిజిహెచ్ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వల కొరతను తీర్చిన

# వైద్యుల సేవా మనోభావం అభినందనీయం...

### సూపరింటెండెంట్ లావణ్య కుమారి... ఆర్.ఎమ్.సి ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణు వర్ధన్..

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 27, ( రిపబ్లిక్ న్యూస్)**

వేసవి కారణంగా రక్తదాతల సంఖ్య తగ్గిపోవడం వల్ల కాకినాడ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్) బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు తగ్గిపోయాయి. ఈ తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు రక్తం అందించడంలో అంతరాయం కలగకూడదనే నిబద్ధతతో, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి, రంగరాయ మెడికల్ కాళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణు వర్ధన్ ప్రోత్సాహంతో జిజిహెచ్‌లో పనిచేస్తున్న సుమారు 20మంది జూనియర్ వైద్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ, "వేసవి కాలంలో రక్తదాతలు



తక్కువగా ముందుకు రావడం వలన ప్రతీ యేటా రక్త నిల్వల కొరత ఎదురవుతుంది. అయితే, ఈసారి దీనిని ముందుగానే గుర్తించి జూనియర్ వైద్యులు చొరవ చూపి రక్తదానం చేయడం అభినందనీయం" అని చెప్పారు. "వైద్యులు తమ విధిని నిర్వర్తించడమే కాక, మానవతా విలువలు కలిగిన వ్యక్తులుగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు" అని అన్నారు. ఈ సందర్భంగా సేవాభావంతో ముందుకు వచ్చిన వైద్యులందరికి అభినందనలు తెలియజేస్తూ, వారు చూపిన అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎమ్. పి. ఆర్. విఠల్, ఆర్. ఎమ్. సి వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఉమా మహేశ్వర రావు, డాక్టర్ శశి, డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎమ్. వో డాక్టర్ వి. వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ వాహనాలను నిలిపి వేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

### రేషన్ వాహనాల ద్వారా మరిన్ని సరుకులను ప్రజలకు ఇంటింటికి అందించాలి.

**కాకినాడ ప్రతినిధి మే 27, (రిపబ్లిక్ న్యూస్):**



రేషన్ వాహనాల ద్వారా ప్రతి ఇంటింటికి రేషన్ సరుకులను అందించే వ్యవస్థను రద్దు చేస్తున్నామని తెలియజేస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రకటించడం దారుణమని ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రేషన్ వాహనాల డ్రైవర్లు, హెల్పర్లు కాకినాడ సర్పవరం జంక్షన్ నుంచి వాహనాలతో ర్యాలీగా జగన్నాధపురం వంతెన మీదుగా కలెక్టరేట్ కి చేరుకొని కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సిఐటియు కాకినాడ నగర కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ వాహనాలపై పనిచేసే 18 వేలమంది పైబడి డ్రైవర్లు హెల్పర్లను నిలిపివేయడం దారుణమని తక్షణమే వీరందరినీ విధుల్లోకి తీసుకుని ప్రజలందరికీ ఇంటింటికి రేషన్ సరుకులు మరిన్ని పెంపుదల చేసి అందించాలని అన్నారు. ప్రజలందరూ రేషన్ వాహనాల ద్వారా రేషన్ తీసుకునే వ్యవస్థకు అలవాటు పడ్డారని ఈ అలవాటుని దూరం చేయడం చాలా దారుణం అన్నారు. ఈ వాహనాల ద్వారా అవినీతి జరుగుతుందని మొత్తం వాహనాలు నిలిపివేయడం సరి అయిన పద్ధతి కాదని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తానని అందరికీ ఉపాధి కల్పిస్తానని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను పీకి వేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాహన డ్రైవర్లను, హెల్పర్లను విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం డిఆర్ఓ వారికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో సిద్ధాంతపు రవికుమార్, కోదండ రాము, అల్లంపల్లిదైవ పాల్, గొల్లపల్లి శివగంగ, పీతల గురు ప్రసాద్, కడజారి నాగేశ్వరరావు,దూలపల్లి,నాగరాజు, కొల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ ఎమర్జెన్సీ మెడిసిన్ (అత్యవసర వైద్య సేవల) దినోత్సవం

## ప్రాణాలను రక్షించే సేవలకూ మెడికవర్ హాస్పిటల్స్ అంకితభావం

**కాకినాడ ప్రతినిధి మే 27, (రిపబ్లిక్ న్యూస్)**

ప్రతి సంవత్సరం మే 27న నిర్వహించే ప్రపంచ ఎమర్జెన్సీ మెడిసిన్ దినోత్సవం, అత్యవసర వైద్య సేవల ప్రాధాన్యతను గుర్తించే సందర్భం. గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, రోడ్డు ప్రమాదాలు, శ్వాస ఆగడం, ఇతర అత్యవసర పరిస్థితులలో, వేగంగా స్పందించే వైద్య బృందం పాత్ర చాలా కీలక మైనది మెడికవర్ హాస్పిటల్స్ లో అత్యాధునిక ఎమర్జెన్సీ సర్వీసులతో, 24/7 అందుబాటులో ఉండే వైద్యుల బృందం కలిగి అనేక మంది రోగులకు ప్రాణదాయక సేవలు అందిస్తోంది.

ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ %ు% . జయ ప్రకాష్ గారు




మాట్లాడుతూ %-%"ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడే ప్రతి నిమిషం విలువైనది. అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో అందించే వైద్య సేవలు రోగి జీవితం మరియు స్వస్థ త మీద ప్రభావం చూపుతుంది. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా సరియైన హాస్పిటల్ కు సరియైన సమయం లో చేరుకో గలిగితే రోగి ప్రాణాలు లేదా ఆరోగ్యం సాధారణ స్థాయికి తెచ్చే అవకాశం చాలా ఎక్కువ గా వుంటుంది. మెడికవర్‌లో కాకినాడ నందు మేము ప్రతి ఎమర్జెన్సీ పేషెంట్ ని అత్యంత ప్రాధాన్యంతో పరీక్షించి కావలసిన చికిత్స ను అందిస్తున్నాము అని తెలియజేశారు తద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడటం జరిగింది అని వివరించారు

శ్రీ శుభాకర రావు గారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా లోని ప్రతి ఒక్కరికి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సేవలు కొరకు మెడికవర్ హాస్పిటల్ కాకినాడ నందు 24/7 నిపుణులైన డాక్టర్లు మరియు సిబ్బంది, అత్యాధునిక వైద్య పరికరాలు, అందుబాటు ధరల్లో సేవలు అందించడం జరుగుతుంది అని తెలియ జేశారు.

## పెద్దటేకూరులో.. శానిటేషన్ తనిఖీ



**కర్నూలు, ప్రతినిధి మే 27(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా పంచాయతీ అధికారి శ్రీ జి భాస్కర్ వారు పెద్దటేకూరు గ్రామంలోని పలు వీధుల యందు శానిటేషన్ తనిఖీ చేయడం మరియు ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మోడల్ విలేజ్ గా పెద్దటేకూరు గ్రామం ఎంపికైనందున, గ్రామం నందు ఈరోజు నుండి మూడు రోజుల వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టి గ్రామాన్ని వ్యర్ధరహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టవలసినదిగా డిప్యూటీ ఎంపీడీవో కల్లూరు వారికి మరియు పంచాయతీ కార్యదర్శికి సూచనలు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ సర్పంచ్ మరియు డిపిఆర్?సి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ




**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 27 :**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సెల్ ఫోన్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే




అవకాశం ఉంది. తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్,ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.

### సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం

జిల్లా ఎస్పీ ఆదేశాలతో గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలో సి ఆర్ పి సి కింద 102 వాహనాలను గుంతకల్ ఎస్ డి పి ఓ శ్రీనివాసులు పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో తహసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రదేశాలలో అనుమానస్పదంగా ఎటువంటి ఆధారాలు లేని ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించారు. ఈ వేలంలో

17 ద్విచక్ర వాహనాలకు జి ఎస్ టి తో కలిపి రూ 1,06,790 లకు విక్రయించి ప్రభుత్వ ఖజానా లో డిపాజిట్ చేశారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కే.సురేష్ , తహసిల్దార్, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై బలవంతం.. పెద్దలకు విన్నపం!

- 'ఫుట్ పాత్'పై బడా వ్యాపారుల ఇష్టారాజ్యం
- గరీబోళ్ల జీవనోపాధిపై పాలకుల జులుం
- 'బిజినెస్ మెన్స్' పై చర్యలకు లేని ధైర్యం
- ప్రధాన డ్రైనేజీపై ఉన్న 'పాదచారుల మార్గం' కబ్జా
- వస్తువులు, వెహికిల్స్ పార్కింగ్ తో ఇబ్బందులు
- నిరుపేదలకు హెచ్చరికలు.. సంపన్న వ్యాపారులకు విజ్ఞప్తులు
- పోలీసుల ప్రకటనల్లోనూ వివక్ష



ఆదిలాబాద్ జిల్లా (మే 27) రిపబ్లిక్ న్యూస్

'అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రధాన చౌక్ లలో రోడ్డుపై చిరు వ్యాపారాల వల్ల ట్రాఫిక్ కు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి చిరు వ్యాపారాలను అక్కడి నుంచి తొలగించాం. పాత వారు, ఎవరైనా కొత్త వారు వచ్చి మళ్లీ వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వారి బండ్లు సీజ్ చేసి తిరిగి ఇవ్వం.'

'షాపుల ఎదుట నాలాలపై ఉన్న ఫుట్ పాత్ నడవడానికి మాత్రమే. వ్యాపారులు తమ వ్యాపారాలకు సంబంధించిన ఎటువంటి వస్తువులు, ఇతర పరికరాలు ఏమీ పెట్టొద్దని విన్నపం. ఏమైనా పెడితే వాటిని కూడా సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వ్యాపారాలకు సంబంధించి ఎటువంటి వస్తువులు ఫుట్ పాత్ పై పెట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం'

శివాజీ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రాంతాల్లో జీవనోపాధి కోసం చిరు వ్యాపారాలు చేసే వారిని తొలగించిన తర్వాత పోలీసులు మైక్ ద్వారా చేసిన బహిరంగ ప్రకటన ఇది. చిరు వ్యాపారుల పట్ల హెచ్చరించినట్లు మాట్లాడిన పోలీసులు.. అదే బడా వ్యాపారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు మాట్లాడారు. ఇది చాలు.. ఆర్థిక అంతరాల వల్ల న్యాయం, చర్యల పట్ల ఎలాంటి బేధాలు ఉంటాయో చెప్పడానికి.

### వాళ్లను ముట్టుకునే ధైర్యం లేదా?

అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, పంజాబ్ చౌక్, నేతాజీ చౌక్.. ఇలా ప్రధాన మార్కెట్ లోని చాలా ప్రాంతాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెయిన్ డ్రైనేజీ సిస్టమ్ ను నిర్మించారు. నడవడానికి వీలుండేలా దాన్ని ఫుట్ పాత్ గా అభివృద్ధి చేశారు. అయితే ఆ నిర్మాణాన్నంతా ఎదురుగా ఉన్న దుకాణాదారులు ఆక్రమించేశారు. కనీసం వాహనాల పార్కింగ్ కు కూడా పనికి రాకుండా వ్యాపార సామాగ్రి అంతా పెట్టేస్తున్నారు. దీంతో నడవడానికి ఫుట్ పాత్ లేక రోడ్లపైనే నడవాల్సి రావడంతోపాటు వాహనాలను సైతం రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోపాటు ప్రమాదాలు జరిగిన సందర్భాలుసైతం ఉన్నాయి. ట్రాఫిక్ కు ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఇటీవల చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించారు. పార్కింగ్ స్థలం లేక అక్కడక్కడ వాహనాలు పార్క్ చేస్తున్న వారికి పోలీసులు ఫైన్లు వేస్తున్నారు. అయితే వ్యాపార సముదాయాలకు పార్కింగ్ స్థలం విడిచిపెట్టకుండా..ఉన్న ఫుట్ పాత్ ను సైతం ఆక్రమించి తమ వ్యాపారాలకు సంబంధించి వస్తువులు, హోర్డింగులు పెట్టుకుంటున్న బడా వ్యాపారులను మాత్రం పల్లెత్తు మాట అనే ధైర్యం అధికారులకు, రాష్ట్ర పాలకులకు లేకుండాపోయింది. పేదలపై ప్రతాపం చూపే పాలకులు.. పెద్దలతో భయపడుతున్నారని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

### మద్దతివ్వని ప్రధాన పార్టీలు

చిరువ్యాపారులకు న్యాయం జరిగేలా పోరాడాల్సిన రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఇప్పుడు కనిపించకుండాపోయారు. కలెక్టరేట్ ఎదుట చిరు వ్యాపారులు తెలిపిన నిరసనలో పట్టణస్థాయి నాయకులే కనిపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నాం కాబట్టి ఈ చర్య సర్కారు తీసుకున్నట్లు భావించారేమో.. కాంగ్రెస్ నేతలెవరూ స్పందించడం లేదు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ రేసులో ఉన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వడం లేదు. ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగురామన్న అనే ఆరోపణలు వస్తుండడంతో ఆయన కూడా మద్దతుగా మాట్లాడేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తున్నది. చిరువ్యాపారులను తొలగించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ ముందు నుంచి ఉన్నది కాబట్టి బీజేపీ మద్దతు వారికి లభించే అవకాశమే కనిపించడం లేదు.

### ఆరోపణలు.. ప్రత్యారోపణలు..

ప్రస్తుత దుస్థితిపై వివిధ పార్టీల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగురామన్న అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని ఆరోపించారు. ఆయన హయాంలోనే పెద్దపెద్ద డివైడర్లు నిర్మించారని, దాని వల్లే చిరు వ్యాపారులకు స్థలం లేకుండాపోయిందని విమర్శించారు. అయితే దీనికి బీఆర్ఎస్ మైనార్టీ నేత సాజిదొద్దీన్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో డివైడర్లు నిర్మించినప్పుడు జహీర్ రంజానీ కూడా గులాబీ పార్టీలోనే ఉన్నారని, మున్సిపల్ వైస్ చైర్మన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. మరి అప్పుడు ఈ డివైడర్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరపున చిరు వ్యాపారులకు కాంగ్రెస్ నాయకులు జహీర్ రంజాని, ఖిజర్ పాషా వంటి నాయకుల నుంచి ప్రస్తుతం మద్దతు లభిస్తున్నది. మరోవైపు ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ సైతం చిరువ్యాపారులకు మద్దతుగా పోరాడుతున్నారు. ఆయన కూడా ప్రస్తుత పరిస్థితికి మాజీ మంత్రి జోగురామన్ననే బాధ్యుడిగా చెబుతున్నారు. ప్రస్తుతం చిరు వ్యాపారులకు కాంగ్రెస్, ఎంఐఎం వంటి పట్టణ స్థాయి నాయకులు మాత్రమే మద్దతు తెలుపుతున్నారు. అయితే త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముండడంతో చిరు వ్యాపారుల తొలగింపు ప్రభావం ఎలక్షన్స్ పై ఎఫెక్ట్ చూపే అవకాశముంది. కొందరి గెలుపోటములను ప్రభావితం చేసే చాన్స్ ఉంది.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శికి సన్మానం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 27 ( రిపబ్లిక్ న్యూస్ ):** బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నూతనంగా నియామకమైన ఎలుక భగవాన్ యాదవ్ ను మంగళవారం వివిధ బిసి కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకుడు, గౌడ సంఘం నాయకుడు తిరుమల ప్రమోద్ గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్ నాయి, గౌడ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు వెలిచాల సతీష్ గౌడ్,కొండాపూర్ గ్రామ యాదవ సంఘం యువజన నాయకులు జల్లెల్ల నరేష్ యాదవ్, ఇసనవేణి తిరుపతి యాదవ్, పెటిక సంఘం నాయకుడు సుబ్బని రమేష్ వర్మ, గంగపుత్ర సంఘ నాయకుడు అరుగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.ఐ

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ - వెల్గటూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ**




**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే 27( రిపబ్లిక్ న్యూస్)** విజిబుల్ పోలింగ్ పై, సైబర్ నేరాల నియంత్రణ పై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ, పరిశు భ్రంగా ఉంచాలని, స్టేషన్ ఫైల్స్, రికార్డులు క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ , రైటర్ గదులను పరిశీలించారు.పాత నేరస్థుల పై ప్రత్యేకంగా నిఘా ఉంచి,నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించి, స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, ప్రత్యేకంగా యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు.




డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, ఎస్ఐ లు ఆర్. ఉమా సాగర్, సతీష్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు

## మోడీఫైడ్ సైలెన్సర్ల తొక్కింపు.

**పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ. -రోడ్డు రూలర్ తో తొక్కించబడిన 160 మాడిఫైడ్ సైలెన్సర్లు**

**చిన్నపిల్లలకు, పెద్ద మనుషులకు, హాస్పిటల్ పరిసరాలలో ఇబ్బందులు కలగకుండా చర్యలు.**

**అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించకూడదని ప్రజలకు విజ్ఞప్తి. -నిబంధనల అతిక్రమించిన వారిపై ఇకనుండి కేసుల నమోదు.**

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1989 తో కేసుల నమోదు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**ఆదిలాబాద్ జిల్లా( మే 27) రిపబ్లిక్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలో యువత తమ వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి చిన్నపిల్లలకు వృద్ధులకు ఆసుపత్రి పరిసరాలలో ఇబ్బందులు కలిగించే తరుణంలో జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నెల రోజులుగా పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈరోజు పట్టణంలో దాదాపు 160 మోడీ ఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని వాహనాల నుండి తొలగించి కంపెనీ నుండి కేటాయించబడిన సైలెన్సర్లను మాత్రమే బిగించి వాహనదారులకు విడిచిపెట్టడం జరిగింది. ఇలా సేకరించిన 160 మోడిఫైడ్ సైలెన్సర్లను ఈరోజు స్థానిక కలెక్టర్ చౌరస్తా నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి సమక్షంలో రోడ్డు రోలర్ తో తొక్కించడం జరిగింది. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించకూడదని సూచించారు. ఇకనుండి మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన, పటాకా సౌండ్స్ వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను వారి వాహనాల నుండి తొలగించి వారిపై కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు.



ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. స్థానిక మెకానిక్ లకు తెలియజేస్తూ ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించమని విజ్ఞప్తి చేస్తే బిగించకుండా ఉండాలని తెలియజేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మాడిఫైడ్ సైలెన్సర్లపై కఠినంగా వ్యవహరిస్తూ అధిక శబ్దాలను చేసే పటాకా శబ్దాలు వచ్చే సైలెన్సర్లను తొలగించి వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ పట్టణంలో స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ



సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ప్రణయ్ కుమార్, ఎస్ఐలు మహేందర్, దేవేందర్, ట్రాఫిక్ సిబ్బంది రాజేష్,రామకృష్ణ, రమేష్, ఫిరోజ్, విజయ్, సతీష్, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.**

**రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి.**

**ప్రతి ఒక్క సిబ్బంది విధులను నీతి, నిజాయితీ లతో నిర్వర్తించాలి.**

**బ్లూ కోర్టు, డయల్ 100 సిబ్బంది మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని వివరానికి ఒకసారి సందర్శించాలి**

**తలమడుగు పోలీస్ స్టేషన్ ను, లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**కోసాయి రైల్వే స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**ఆదిలాబాద్ జిల్లా (మే 27) రిపబ్లిక్ న్యూస్:-**

బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 8 చెక్పోస్టులను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈరోజు తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆకస్మికంగా పరిశీలించారు. బక్రీద్ సందర్భంగా జిల్లాలోకి అక్రమంగా అనుమతులు లేకుండా ఎలాంటి పశువుల రవాణా జరగకుండా వివిధ శాఖల సమన్వయంతో చెక్ పోస్ట్ లను 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. తదుపరి తలమడుగు పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిశీలన తదుపరి



కోసాయి రైల్వే స్టేషన్ కు వెళ్లి రైలు రాకపోకలపై, అక్రమ రవాణా పై ఆరా తీసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రామాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలి. గ్రామాల లో జరుగుతున్న ప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచార వ్యవస్థను పెంపొందించుకోవాలి. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి. ప్రస్తుతం రానున్నది గ్రామపంచాయతీ ఎన్నికలు గ్రామాలను పోలీసుల పాత్ర కీలకంగా వ్యవహరించబడుతుందని ప్రతి ఒక్కరు అప్రమత్తమై ఉంటూ విధులను నిర్వర్తించాలని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలో ఎలాంటి రౌడీలకు ఆస్కారం లేకుండా రౌడీ షీట్లను ప్రతి నెల సందర్శిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్స్ పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల సక్రమంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజు ప్రమాదాల నివారణకు






సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలలో గంజాయి పండించడం వ్యాపారం, చేయడం, సేవించడం, లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. రికార్డుల ను పూర్తిచేసే కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేయ విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి రాధిక, ఏఎస్ఐ ఎన్ లక్ష్మణ్, తలమడుగు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

## - రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 27 ( రిపబ్లిక్ న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో డివిజన్, మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ సంఘ సభ్యులకు, వివిధ సంఘాల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారన్నారు. సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో,జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాశ్ రావు, కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, నాయిని సంజీవ రావు, రాజ్ మోహన్, టి .రాజయ్య, డివిజన్ ల, మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు లో నిర్వహించే జాబ్ మేళాను జయప్రదం చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**

**జాబ్ మేళా తో ఉద్యోగ అవకాశాలు**

**సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం మీరకే జాబ్ మేళా**

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి .**



**వికారాబాద్ జిల్లా 27 మే (రిపబ్లిక్ న్యూస్)**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉపాధి కల్పన మరియు మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు.

అలగే తాండూరు శాసన సభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇలాంటి జాబ్ మేళాల ద్వారా మంచి అవకాశాలు కల్పించే వారమవుతామని ఆయన అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాళ్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్, తాండూర్ సిడిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.



# నకిలీ ఇన్సూరెన్స్ కంపెనీలతో జాగ్రత్తగా వ్యవహరించాలి.

## ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (మే 27):-**




ఆదిలాబాద్ పట్టణంలో పలు సంవత్సరములు నుండి ప్రజల వద్ద ఇన్సూరెన్స్ పేరుతో డబ్బులను కట్టించుకున్న యూనిట్ మరికంటైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే ఇన్సూరెన్స్ కంపెనీ ప్రజలు కట్టిన ఇన్సూరెన్స్ ను పూర్తి అయిన తర్వాత తిరిగి చెల్లించడం లేదని ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులను నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. బాధితులు అదిలాబాద్ పట్టణానికి చెందిన బాకే సరిత హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వారు మరియు అరక అశోక్ దస్నాపూర్ కు చెందినవారు వీరు ఇరువురు దాదాపు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించి తిరిగి యూనిక్ మరికంటైన్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా డబ్బులు ఇవ్వకుండా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా ఉన్నారని ఫిర్యాదుతో ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో సంస్థకు ఏజెంట్ గా పనిచేసిన వ్యక్తి నిందితుడు సేవ సింగ్ రిటైర్డ్ టీచర్ సంజయ్ నగర్ కి చెందిన వ్యక్తి పై మరియు అతని భార్యపై రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ సంస్థ కు ఆదిలాబాద్ పట్టణం నందు ఏజెంట్గా పనిచేసి బాధితుల వద్ద నుండి డబ్బులను సేకరించి ప్రస్తుతం ఎలాంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా మోసం చేసిన కారణంగా వీరిపై కేసులను నమోదు అయినట్లు తెలిపారు. ప్రజలందరూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ మరియు డెవలప్మెంట్ అథారిటీ (%×=ణూ%) ద్వారా ఆమోదించబడిన ఇన్సూరెన్సును మాత్రమే చేసే విధంగా చైతన్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. పట్టణంలో మరెవరైనా ప్రజలు మోసపోయినట్లయితే వీరి ద్వారా డబ్బులు ఇవ్వనట్లయితే జిల్లా పోలీస్ యంత్రాంగానే సంప్రదించవచ్చని ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు రెండు కేసులను నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# గుంతల లో పడి ప్రాణగండం

**రోడ్డు సరిగ్గా లేక కష్టాలలో ప్రజలు - ఎల్లయ్యపల్లె వర్తమన్నూర్ రహదారి గుంతలమయం**

**- ప్రజా సమస్యలు పట్టించుకోని నేతలు -ప్రజలునరకయాతన అనుభవిస్తున్నా స్పందన శూన్యం!**

**ఆదిలాబాద్ జిల్లా మే 27 (రిపబ్లిక్ న్యూస్)**

బజార్ హత్నూర్ మండలంలోని ఎల్లయ్యపల్లె మరియు వర్తమన్నూర్ నుండి పిప్పిరి వెళ్లే ప్రధాన రహదారి వాహనదారులకు నరకయాతనగామారింది. ఐదు కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డుపై గుంతల మాయమై ప్రయాణాన్ని దుర్భరంగామారుస్తున్నాయి. వర్షాలు కురిసినప్పుడైతే ఈగుంతలు మరింత ప్రమాదకరంగా మారి చిన్నా, పెద్దాతేడా లేకుండా ప్రజలందరినీ ఇబ్బందులకుగురిచేస్తున్నాయి. రోజూ వందలాది మంది ఈ రహదారిని ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఉన్నా,సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్లువ్యవహరిస్తున్నారు. ప్రతి రోజు ప్రజాప్రతినిధులు, అధికార ప్రముఖులు ఈమార్గాన్ని వినియోగిస్తున్నప్పటికీ, రహదారి మరమ్మతుల పైఏమాత్రం దృష్టి సారించకపోవడం విస్తృత విమర్శలకు కారణమవుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయేరోజుల్లో మరిన్ని ప్రమాదాలు సంభవించే అవకాశంఉందని, ఈ గుంతల వల్లద్విచక్రవాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బైకులు జారిపడిగాయాలపాలయ్యారని, అయినప్పటికీ చర్యలుతీసుకోవడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందనిప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ సమస్యనుప్రభుత్వం తక్షణమే పట్టించుకోవాలని కోరుతున్నారు.నిత్యం ఇబ్బందులు పడుతున్న తమ సమస్యలనుదృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ తక్షణ చర్యలుతీసుకుని రోడ్డు మరమ్మతులను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీధిదీపాల్లేకపోవడం, రాత్రివేళ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారడంతోప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఎన్నికల సమయంలోనే అభివృద్ధి హామీలు గుప్పించే రాజకీయ నాయకులు, ఇప్పుడు ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యాప్తిలోఉన్నాయి అంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రభుత్వానికి గట్టివార్నింగ్ ఈ రహదారి వెంటనేమరమ్మతు చేయకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు స్థానికులు హెచ్చరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి, తక్షణచర్యలు తీసుకోవాలనికోరుతున్నారు. రహదారి గుంతలసమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే అధికారులుదృష్టి పెట్టకుంటే ప్రజలు రోడ్డెక్కి పెద్ద ఎత్తుననిరసనలు తెలుపుతారు అని గ్రామస్తులు స్పష్టంచేస్తున్నారు. ఈ సమస్యపై ఎప్పుడు స్పందిస్తారు ప్రజలు పడుతున్న కష్టాలకు ఎప్పటివరకు సమాధానం లభించదు ప్రభుత్వంఇప్పటికైనా స్పందించి, రోడ్డు మరమ్మతులకు తక్షణచర్యలు తీసుకుంటుందా లేదా అనే ప్రశ్నలుసమాధానం కోసం ఎదురుచూస్తున్నారు గ్రామస్థులు.





# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలి ..

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి -కలెక్టర్లకు ఆదేశం**







**వికారాబాద్ జిల్లా మే 27 (రిపబ్లిక్ న్యూస్ )**

అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, వ్యవసాయం మరియు ఋతుపవన సంసిద్ధత పై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూడాలన్నారు. ఋతుపవనాలు ముందుగానే రావడం వల్ల అకాల వర్షాలు కురియడం వల్ల మరి ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. భూభారతి చట్టమే కాదు ప్రజల చుట్టమని ముఖ్య మంత్రి తెలిపారు. భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇళ్లను ప్రజలు సందర్శించేలా చూడాలని ఆయన తెలిపారు.

జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యల ప్రదకారంలో పరిష్కారంలో తమ పనితనాన్ని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాలు కురిసే సమయంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఇంచార్జ్ డిసిఎస్ఓ తూక్యా నాయక్, డిఎంసిఎస్ రాము, డిసిఓ నాగార్జున, డిఎంఓ సారంగపాణి హౌసింగ్ పిడి కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

## డా. రొంపల్లి సంతోష్ కుమార్ గుప్త

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు




**వికారాబాద్ జిల్లా 27 మే ( రిపబ్లిక్ న్యూస్):**



వికారాబాద్ జిల్లా తాండూరునియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కనీ విని ఎరగని రీతిలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగులకు సువర్ణ అవకాశం అని లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు అధ్యక్షులు,ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్రం యూత్ సెక్రెటరీ,,ఆర్య వైశ్య సంఘం తాండూరు కోశాధికారిడా.. రొంపల్లి సంతోష్ కుమార్ గుప్త పేర్కొన్నారు.ఈనెల గురువారం 29వ తేదీన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళా ను ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో తాండూరు నియోజకవర్గంలో దాదాపు 10వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 50 కంపెనీలకు పైగా రావడం జరుగుతుందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికానీ విని ఎరగని రీతిలో ఈ జాబ్ మేళను నిర్వహిస్తున్నారని అన్నారు. . పదో తరగతి నుంచి పీజీ వరకు అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇది సువర్ణ అవకాశమని అన్నారు. తాండూరు నియోజకవర్గం నిరుద్యోగ సమస్యలను తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఇందుకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి

## పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

## శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు ప్రతినిధి, మే 27:- (రిపబ్లిక్ న్యూస్)**
శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు..
మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు..
ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు...శిశు గృహ అంతా కలియ తిరిగారు..లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు.
ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు... శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు..శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు.. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు. కలెక్టర్ శిశు గృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు..

# మనస్థాపంతో ఆశా కార్యకర్త ఆత్మహత్య



మృతి చెందిన బేబీ

**బండి ఆత్మకూరు ,మే 27, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని సంత జూటూరు గ్రామానికి చెందిన బేబీ 42 అనే ఆశ కార్యకర్త మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి బేబీ గత కొన్ని యేళ్లుగా షుగర్ వ్యాధితో బాధపడుతూ ఉండేదన్నారు. ఎంతమంది డాక్టర్ల వద్ద వైద్యం చేయించుకున్నప్పటికీ షుగర్ వ్యాధి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఉదయం ఇంటి వద్దనే ఇళ్ళ ముందు కల్లాపి చల్లే ద్రావణాన్ని నీళ్లలో కలుపుకొని సేవించి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమె కోలుకోలేక ఆసుపత్రిలో ఇదే రోజు మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలి భర్త గతంలోనే మరణించగా ఆమెకు కొడుకు, కూతురు ఉన్నారు.కాగా మృతురాలి కుమారుడు విజయకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెల్లడించారు. ఆశా కార్యకర్త మృతి పట్ల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నిరుపయోగంగా హంద్రీనీవా ప్రాజెక్టు జీవోలు

## రాయలసీమ ఆయకట్టు ప్రాంతాలకు నీరు కరువు

## ప్రజా బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

## జలసాధన సమితి జిల్లా అధ్యక్షులు ఆర్ రామ్ కుమార్



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 27 :**
నగరంలోని టవర్ క్లాక్ వద్ద చలో సిద్దేశ్వరం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. సిద్దేశ్వర అలుగు తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31 వ తేదిన నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చివిజయవంతం చేయాలని జలసాధన సమితి జిల్లా అధ్యక్షులు ఆర్ రామ్ కుమార్ ,ప్రజాసంఘాల నాయకులుతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమకు వెలుగు సిద్దేశ్వరం వెలుగని సిద్దేశ్వరం దగ్గర బ్రిడ్జి కం బికాన్ నిర్మించాలని హక్కులు, నిధులు నియామకాల రాయల సీమ అస్తిత్వం పై పోరాడాలన్నారు.తరతరాలుగా నాయకులు రాయలసీమకు ద్రోహం చేస్తూ ఉన్నారన్నారు. ఎన్డీఏ,చంద్రబాబు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.ఈ జీవోల వల్ల రాయలసీమ ప్రజలకు తీవ్రం నష్టం కలగజేస్తుందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు హంద్రీనీవా ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం రాయలసీమలోని నాలుగు జిల్లాలకు 6,00,000 లక్షల ఎకరాలకు ప్రధానంగా అనంతపురం జిల్లాలో 3,45,000 వేల ఎకరాల ఆయకట్టుకు నీరుద్దేశించే విధంగా రూపకల్పన చేశారని దీనికి విరుద్ధంగా ఈ రోజు చంద్రబాబు ప్రభుత్వం నీరుగార్చుడం దురదృష్టకరమన్నారు హంద్రీనీవా ప్రధాన ఉద్దేశం నెరవేరాలంటే మాల్యాల నుండి జీడిపల్లి వరకు 10,000 వేల క్యూసెక్కులతో జీడిపల్లి నుండి కిందకు గొల్లపల్లి ఓటీ వరకు 6000 వేల క్యూసెక్కులు అక్కడ నుండి మారాల వరకు 5000 వేల క్యూసెక్కులు మారాల నుండి చెర్లోపల్లి వరకు 4500 వందల క్యూసెక్కుల వరకు వెడల్పు చేయాలని, మడకశిర బ్రాంచ్ కెనాల్ 1500 వందల క్యూసెక్కులకు సామర్థ్యంతో వెడల్పు చేయాలని కృష్ణా నది నుండి తెచ్చుకున్న నీటిని నిల్వ చేసుకోవడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలన్నారు. హంద్రీనీవా కాలువకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మించి, ఉమ్మడి జిల్లాలో నిర్దేశించిన విధంగా 3,45,000 వేల ఎకరాలకు కొత్త కొత్త ఆయకట్టుకు నీరు అందించాలన్నారు అనంతరం హంద్రీనీవాకు సమాంతర కాలవ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రజాక్ ఉపేంద్ర సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్ న్యాయవాది ,శివారెడ్డి ,రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ ,,ఐఎఫ్ టియు టౌన్ అధ్యక్షులు దావీదు, కె ఎన్ పి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, నల్లప్ప ,ఓబులయ్య జిల్లా కార్యదర్శి చంద్రప్ప,,పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

**గ్రామాలలో ప్రజల మధ్య ఐక్యత కొరకు అవగాహన**

**రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు...**

**ఫేస్ వాష్ అండ్ గో ప్రోగ్రాం నిర్వహణ**

**ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ**





**నంద్యాల క్రైం, మే 27, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నేరాలు నియంత్రించుటకు శాంతి భద్రతల పరిరక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించి వారి వేలిముద్రాలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పోలీస్ అధికారులు, సిసిఎస్ టీం బృందాలు పరిశీలించడం జరుగుతుంది. గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండి ఐకమత్యంతో జీవించాలని ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని అవగాహన కల్పించడంతోపాటు మహిళలపై జరుగుతున్న నేరాల, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. హైవేలలో ప్రమాదాల నివారణకు బారికేట్స్ ఏర్పాటు చేయడంతో పాటు తెల్లవారుజామున ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై తీసుకునే చర్యలలో భాగంగా జరిమానాలు విధించడం జరిగింది.

# కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కుదేలైన రైతాంగం

**క్వింటాళ్లు కుదించి కేటాయించడమేంటి?**

**తక్షణం ఇన్సూరెన్స్ ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి**

**విత్తన కేటాయింపుల సరఫరాలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం**

**నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీకి అందుబాటులో ఉంచండి**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 27 :**
ప్రజా ప్రతినిధులు తమ స్వార్థం, స్వప్రయోజనాలను వీడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా అన్నదాతల గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారని, ఇప్పటి వరకు కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపానపోలేదని మండిపడ్డారు. ఇకనైనా నిర్లక్ష్యం వీడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళ తీరాన్ని తాకాయని, మరో ఐదారు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందన్నారు. విత్తన కేటాయింపులు, సరఫరా విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 15 లక్షల ఎకరాలకు పైబడి అన్ని పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకోసం 3.11 లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరమని ప్రతిపాదనలు పంపితే కేవలం 1.14 లక్షల క్వింటాళ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. గత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నష్టపోయాయని, ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికంగానే పంటలు సాగు అవుతాయన్నారు. ఓ వైపు రైతులు పంట సాగు సన్నాహకాల్లో ఉన్నా ఇప్పటి వరకు వేరుశనగ, కంది, ఆముదం, మొక్కజొన్న, పత్తి తదితర విత్తనాలు సరఫరా కాలేదన్నారు. గత రబీలో నాణ్యమైన విత్తనాలు వచ్చినా వాటిని కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోలేదన్నారు. రబీలో సాగు చేసిన వేరుశనగ అంతా ఇతర జిల్లాలకు తరలిపోయిందన్నారు. సాగుకు తగ్గట్టుగా విత్తనాలు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమవుతోందని తెలిపారు. 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనం సరఫరా చేస్తామని చెబుతున్నారని, ఈనెలాఖరులోగా అన్ని రకాల విత్తనాల పంపిణీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు.

**ఇస్తామన్న పెట్టుబడి సాయం ఏదీ?**

వైఎస్ జగన్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.13,500 అందజేశాయని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక కేంద్రం వాటాతో కలిపి రూ.20 వేలు ఇస్తామని అంటున్నారన్నారు. పోనీ అదైనా ఇచ్చారా అంటే ఒక ఖరీఫ్, రబీ సీజన్ ముగిసి మరో ఖరీఫ్ సమీపిస్తున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. జగన్ హయాంలో రైతులకు సున్నావడ్డీ, పావలా వడ్డీ అందేవని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. బ్యాంకర్లు రుణాలను రెన్యూవల్ చేయడం లేదని, రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఒక్క ప్రజా ప్రతినిధి కూడా మాట్లాడడం లేదన్నారు.

**ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి**

2023%-%2024 ఖరీఫ్‌లో 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని అనంత తెలిపారు. ఎన్నికల తర్వాత కేంద్ర బృందం కూడా పర్యటించిందన్నారు. కానీ ఇప్పటి వరకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. 2024 ఖరీఫ్ సీజన్‌లో కూడా పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని, కానీ కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారన్నారు. సెంట్రల్ టీం వచ్చి వెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకున్న దాఖలా లేదని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమల్లో ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకాన్ని తీసేశారని అన్నారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంట నష్టపోయిన రైతాంగానికి కూడా ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదన్నారు. ప్రజా ప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారని, ఇటీవల జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చి వెళ్లినా కనీసం రైతు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లలేకపోయారన్నారు.

**అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు**

గత ఏడాది డీఏపీ, యూరియా, పొటాష్ కృత్రిమ కొరత సృష్టించారని అనంత తెలిపారు. బస్తా పై రూ.30 నుంచి రూ.50 వరకు అధికంగా అమ్ముకున్నారన్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఉందన్నారు. మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్‌లలో మాత్రమే యూరియా, డీఏపీ, పొటాష్ పెట్టుకున్నారని, కానీ అది 20 శాతం కూడా సరిపోదన్నారు. ఈ నేపథ్యంలో రిటైల్ వ్యాపారస్తుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుందని, కానీ వాళ్ల వద్ద కూడా స్టాక్ లేదన్నారు. మరో పది, 15 రోజుల్లో పంటలు సాగు చేయాలంటే ఎరువులు అందుబాటులో లేకుంటే ఎలాగని ప్రశ్నించారు.

**ఆదాయం, వ్యాపారాలపైనా దృష్టి**

రైతులు అష్టకష్టాలు పడుతుంటే ప్రజా ప్రతినిధుల దృష్టంతా ఆదాయం, వ్యాపారాలపైనే ఉందని అనంత మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలను, జగన్‌ను విమర్శించడం పైనే శ్రద్ధ చూపిస్తున్నారని.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రైతాంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నా ఒక్క సమీక్ష చేయలేదని, అసలు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉన్నారా? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని చెప్పారు. కడపలో మహానాడు జరుగుతోందని.. సీఎం, వ్యవసాయశాఖ మంత్రి, అందరూ అక్కడే ఉంటారన్నారు. తక్షణం సీఎంతో మాట్లాడి ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగం కష్టాలు తీర్చే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com